# చింతచచ్చినా పులుపు చావలేదు

1

అసలు రెండో తరం వారే నేర్పుగా పైకితేలకుండా యెదురుతిరిగి స్వతంత్రులైనారు అప్పటికీ సుభద్రమ్మ సత్తువ వుడిగి, తనకింకా అధికారం వున్నదనే అనుకుంటూ యింటి పెద్దనని ఋజువు చేయాలని చూస్తున్నది, మూడవతరం రివోల్టు అయినారని కన్నులు చెప్తున్నా కనపడనట్టుదాష్టికం చేస్తూ, అరుస్తూ మడీమర్యాదా అని పెనగులాడింది నాల్గవతం నవ్వుతూ బహిరంగంగా యెదిరించారు భర్త మంచంలో వున్నాడు ఆస్తి హరించుకు పోయింది ఖర్చులు పెరిగాయి ధరలు మిన్నంటాయి రష్యాపడిపోయినా యింకాదర్పంగా ప్రజాస్వామ్య రాజ్యన్నే అని చెప్పకుంటున్నట్టు సుభద్రమ్మ పాత పద్ధతులనూ సమిష్టికుటుంబాన్నీ పొగడుతూ మనస్సులో తానింకా సామ్రాజ్యాధినేతనే అని భ్రమిస్తున్నది సనాతన మతమే శ్రేష్ఠమైనదంటున్నది.

ఉన్నయింటో పిల్లనిచ్చి లేనియింటినించి పిల్లను తెచ్చుకోవాలనే ఆచారంగలిగి, కూతుళ్లను కలవారికిచ్చేవప్పటికీ మాగాని మాయమైంది లేనియింటినించి కోడళ్ళ. అణిగిమణిగి వుంటుందని తెచ్చుకుంటే, ఆమె ఆత్మీయులరాకపోకలతో, ఆమె జబ్బులతో బొక్కసం నిండుకున్నది రెక్కలే ఆధారమైనై, అయినా ఆమెదాష్టికం ఆయనపరమార్థచింతా అలాగేవున్నాయి పరులసొమ్ము పరమాన్నం అనుకోము అని ఋజువు చేయాలని చూశారిద్దరూ.

సభాతాంబూలం యెవరికివ్వాలని ధర్మరాజడిగితే భీష్ముడు కృష్ణునకివ్వాలనా సభలోవున్న చేది భూపతికి

అహం పెరిగి వృద్ధులబుద్ధులు సంచలింపవే భీష్ముడు వృద్ధుడు మతిపోయింది అన్నాడు,

అలాగా వృద్ధుఅయినాను బుద్ధి సంచలించింది అనుకోదు సుభద్రమ్మ బీరాలుపల్కుతుంది చివరికి మోసంచేతనైనా గెల వాలనీ మనుషులను లొంగదీయాలనీ చూసింది.

ఈతి బాధలవల్ల, అంటే దోమలూ, మంచితిండి లేక పోవటం వంటివి సుభద్రమ్మను మంచాన పడవేశాయి పొద్దు పోదు పెత్తనాలకెళ్లాలి ఆడిపోసుకోవాలి సలహాలివ్వాలి కలికాలం అనాలి ధమ్మపథం చెప్పాలి.

మేనమామ రిటైర్డు సూపరిండెంట్ పెద్దాస్పత్రికి అధికారి అయినవాడు ప్రస్తుతం సలహాదారుగా ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ఘనంగా బతికిన మేనగోడలని చూచిపోదామని వచ్చాడు, ఆమెపోదివిని, అనారోగ్యవివరాలు విన్నాడు కుర్చీలోకూచుని.

నీకు కడుపులో సిస్ట్‌పెరుగుతున్నది జ్వరంగూడా దాని వల్లె రోజుల్లోకోచ్చేసింది కృష్ణా రామా అనుకోవాలి కఫవాత పైత్యముల్ కప్పినవేళ నీస్మరణ కల్గున్కర్గదో! నాటికివ్పుడే తప్పక చేతునీభజన అన్నాడు రామదాసు అదీమందు అని ప్రిస్క్రిప్షన్ రాసిచ్చి రెండుటాబ్లెట్స్ యిచ్చి వెళ్లాడు.

మెడికల్‌కాలేడీలో ప్రిఫొఫెషనల్ కోర్సు బయోకెమిస్ట్రీ టీచ్ చేసే కొడుక్కి కార్డుముక్కరాయించి పడేసింది సుభద్రమ్మ పొంగల్ శలవులకి కొడుకు గొరాంగ వచ్చాడు యెంతతీవ్రంగా వున్నదో కిందపెట్టారేమో, చూపులందవేమో అనుకుటూ,

యేనుగంత తల్లిని కాపాడటానికి, సిరికిస్ చెప్పడులాగ వచ్చాడు గౌరాంగ తీరాచూస్తే అంత ప్రమాదస్థితిలో లేదు యేనుగ పిన్నతండ్రి లక్ష్మన్నగాగా ఆయుర్వేదభిషక్‌ను తెచ్చిచూపాడు.

అంత అదుర్దాపడాల్సిందేమీ లేదు గౌరాంగ్, అందర్నీ ఆడించాలని ఆరాటం మార్పు వస్తుంది నీతో తీసికెళ్లు అన్నాడు భిషక్.

కొడుకుగదూ మనుషుల్ని సాయం తెచ్చాడు.

యేమనిషి సనాతనిస్టుగాదనీ మోడరన్ ఉమనని ఆచారాలు వేరనీ, గొప్పింటి బిడ్డకాదనీ యింటికి తేవద్దని డిక్రీ యిచ్చిందో, దాని యింట్లో మంచం మీదుండాల్సి వచ్చింది సుభద్రమ్మ తోడుగా యెనిమిదేళ్ల మనమడు వచ్చాడు.

మోడరన్ మనిషేమో, యేమీ పాతవిషయా లెత్తకుండా గౌరవంగానే చూస్తూ మర్యాదలు చెల్లించింది మనమడిని ముద్దు చేసింది.

ఐతాంబను మాంచాలతల్లి గౌరవించినట్టు గౌరవించింది.

సుభద్రమ్మ మంచం మీద కూచుని విశాలంగా నవ్వుతూ జబ్బు మరిచిపోయి, మనమడిని పక్కనే కూచోపెట్టుకుని, తల మదరాస్తూ అన్నది.

నేనసలు రాననే అన్నా నీకొడుకు యిల్లు నువ్వకని పెంచి పెద్దజేసి చదివించుకున్నావు నిన్నెవరేమనగలరు? నువ్వు పోవాల్సిందే సయంజేసుకురావాల్సిందే ఖర్చులు కొడుకు పెట్టుకోవాలి దిక్కులేనిదాని దానిలాగా మంచంలో పడివుంటావా?

అని యిరుగు పొరుగూ తిట్టి ప్రయాణం చెయించి రైలెక్కే దాకా ప్రాణాలు కొరికారు.

మోడరన్ మనిషి నిలబడి వింటున్నది. వీడోకడు. నాకడసారి కూతురి కొడుకు వద్దురా రాగూడదు నేనే వెళ్ల గూడదు ఈజబ్బు నయం చేసుకొచ్చి నీకుమళ్లా చక్కిలాలూ జంతికలూ చేసివెడతానంటే వింటేనా నేగూడావస్తా అమ్మమ్మా అని వెంటబడ్డాడు అని ఒళ్లోకూచో బెట్టుకున్నది.

నిలబడిన మనిషి అన్నది. మంచిపని చేశారు మంచి జెపితే వినక మొండికేసి దర్వానికి పోయిరాక వుండిపోతే మీ అబ్బాయి గౌరాంగ్ దీనిమూలకంగానే కన్నతల్లిని ట్రీట్ మెంట్ యిప్పించటానికి తేవటానికి వీలులేకపోయింది అని నన్ను అడిపోసుకునే వారు, నాకానిందలేకుండా వచ్చారు అని తీయగానవ్వింది.

సుభద్రమ్మమకి తనరోగం తీవ్రమైందిగాదని తెలిసింది త్వరగానే కుదిరింది తృప్తిపడింది.

నువ్వెక్కడికిరా నాపెద్దమనవడు పెళ్లికన్నీ మర్యాదలూ నువే చేతువుకాని వాళ్లతాతయ్య బంధువులే, పిల్లకి వంటినిండా బంగారం పెటి యిస్తామని, ఆయన చుట్టూతిరిగారు బంగారం గాదు చూడాల్సింది బంగారమంటి మనసుగలపిల్లరావాలి. అని పంపేశారు వాళ్ళతాతయ్య తానే వెతికి ఆచారంగల గౌరవ మర్యాదలు తెలిసిన వారి అమ్మాయిని సెలెక్టుచేశారు కట్నం తీసుకోము అసలా విషయమే యెత్తనివ్వలేదు తాతగారు. అని తమ ఔదార్యం మంచిమనసూ వర్ణించింది.

బాగా కలవారిబిడ్డనే, బలంగా, యెత్తుగా వున్నమ్మా యినే యెన్నుకోవాలి వియ్యాలవారు అదుకుంటారు, అమ్మాయి యిల్లు చక్కదిద్ది, పనంతా చేస్తుంది ఇప్పుడున్నామె యేమీ చేయలేక బలహీనంగావుండి మూలుగుతూ ముక్కుతు వుంటుం దిట గౌరాంగ్ అన్నారు మిక్కుడా సాయపడుతుంది ఆమె బంగారం ఆమె పిల్లలపెళ్ళిళ్ళకి పనికి వస్తుంది, అని నవ్వింది మోదరస్ మనిషి,

మాకేం చేయకుర్లా నాకసలే చేయక్కర్లా మనమడి పెళ్ళాన్నెందుకు చాకిరీ చేయ మంటాము వాళ్ళవాళ్లూ మాకేమీ యివ్వకూర్లా అవసరానికి వడ్డికన్నా అప్పుతెస్తారు మాఆయన అన్నది గర్వంగా.

డాక్టరొకడొచ్చి రెండుపుటలా నాది నా లు కా చూ సి పోయాడు గౌరాంగ పెట్టినవంటబ్బాయి మడి సుభద్రమ్మకు చాలలేదు బనియన్ నిక్కరూ తోడిగి వంటచేస్తాడుట అంటు చేతులు కడుక్కోడుట గిన్నెగ్లాసు నీళ్లు చల్లి తీయడుట వంటబ్బాయి బలరామ్, ఒరియా తెల్లగా పొట్టిగావుంటాడు జంధ్యం తలారాస్నానం చేస్తాడు.

నామడిచాలలేదూ బామ్మగారూ మీరున్నన్నాళ్లేగా తర్వాత పంపేస్తారు కొల్లాయి కట్టాలా నాకు అలవాటు లేదు ఇవి నేనువుతికి ఆరేసినవేగా పనికిరావూ? హోటల్లో జంధ్యమున్నదా లేదా అని చూడరు పనిచేసి చూపాలి అంతే అని మానేశాడు.

సుభద్రమ్మో పచ్చం వండుకున్నది గిన్నెలుమూలగా యెత్తుగా పెట్టుకున్నది రాత్రికిపాలె మందులు టానిక్కులు కొడుకిస్తాడు, తీసుకుంటుంది,

బలంవట్టుతుండగా దాష్టికం చేయాలనితోచింది.

నువ్విట్లా చెప్పులకాళ్లతో తిననిస్తున్నావు కానీ, నా యింట్లోనేనూరుకోను ఆ స్నానంచేయాలి పట్టుబట్టకట్టాలి పీట మీదకూచునికూచుని వెండిపళ్లెంలో అన్నం తినాల్సిందే.

చెప్పులకాళ్లతో తినటంలేదే చేతులతోనే తింటున్నారు. మోకాళ్లు నెప్పిట వంగవుట స్పూనూఫోర్కు తోనే తింటారసలు మీరేవగించుకుంటారని చేతితో తింటున్నారు బల్లమీద భోజన మైతే నాకుపని తగ్గుతుందిట మీసుపుత్రుడు గౌరాంగే అన్నీ కని పెడతారు వి సరివాడితే పుల్లలు గొంతుకడ్డం పడతాయిట వరిమాదంట అని మోడరన్ మనిషి సంజాయిషీ యిచ్చిందిట.

మేం రోజూ బొప్పాయికూరతినం యెప్పుడోఓనాడు, వాకిట్లోకి కూరలు రాకపోతే పేడుకకి బొప్పాయీ కాబేజీకలిపి పెసరపప్పు వేసి వండివార్చి తాలింపేస్తా కొబ్బరిచల్లితే కనుక్కో లేరు బొప్పాయి వాసనగదూ నీకదేయిష్టమేమో రోజూ అదే వండి పెడుతున్నావు అని హేళన చేస్తూ యెటో చూసింది అరుగుదల వచ్చి అన్నీ తినగలుగుతున్నది గౌరాంగ ద్రాక్ష! అరటీ, కమలా నారింజా, బత్తాయీ, దానిమ్మ కిస్మిస్ కొనితెస్తున్నాడు

నేవుండగావల్లి పాయలు వాడకు నామమడికి ఆవాసన గిట్టదు అసలువాటి మెట్లా వుంటుందో గూడా తెలియదువాడికి అనికసిరింది సుభద్రమ్మ,

ఇంట్లో పెద్దవుల్లీలేదు చిన్నవుల్లీ లేదు ఇంగువాలేదు మీ సుపుత్రుడు వోపక్షం ముందే అవన్నీ విసిరేశారు వాకిట్లో కొచ్చినా కొనడంవ్వలేదు తరిమేశారు దాడ్లో బొప్పాయిదోర

కాయలు కోసిచ్చారు. అవి వండమన్నారు మార్కెట్ చాలా దూరం నడవలేము మీమనవడేమో బీబీ చూస్తానని వెళ్ళి అక్కడ మే్మ శనగపప్పు, మరమరాలూ వుల్లిముక్కలూ, పచ్చి మిరప నిమ్మరసం పుప్పు మసాలాచల్లినది కొనితిని మిగిలిందని యింటికితెచ్చి దాచుకున్నాడు చూపెదా? అనిలేచింది మోడరన్ థామస్,

సుభద్రమ్మ నివ్వెరపోయింది మొహం మీద అన్నదే అని నొప్పికలిగింది అయినా తమాయించుకుని అన్నది.

నాకు తెలియదు నేనెన్నడూ చూడలేదు బీబీ చూపిస్తారా అని నీకొడుకు పిలుచుకెళ్ళి తినమని బలవంతంచేసి కొనిస్తేతిన్నా డేమో నామనవడికి చెడు అలవాట్లులేవు నీకొడుకేగడుగ్గాయి అన్నీ నేర్పుతున్నాడు వాడిని పాడుచేసేట్టున్నాడు పోతాము నయమైందిగా నాక్కావాల్సినవన్నీ చేసుకుతిన్నాను వేరుశనగ పప్పుపాకంలో వేసి వుండలు చేసి తిన్నాను యెనెప్పుడ్జ్వరమూ రాలేదు అని నిష్ఠూరమాడి లేచింది.

ప్రయాణం నిశ్చయించాడు గౌరాంగ్ తల్లికిరెండు చీరలు రెండు రవికల గుడ్డలు, మనమడికి రెడీమెడ్ దుస్తులు, బూట్లూ మేజోళ్ళూ తల్లికి టానిక్కులూ అని సర్ది పెట్టి యిచ్చాడు గౌరాంగ్,

టాక్సీరావాలి నుంచుని చూస్తున్నారు.

యెట్లాగైనా దోవలోదిగి నాచెల్లెళ్ళను చూసి, గోదావరీ కృష్ణానదుల్లో స్నానం చేసి యిల్లుచేరాలి, ఇక్కడేం బాగాలేదు మర్యాదకోసమని భరించాను అన్నది సుభద్రమ్మ నవ్వుతూ,

మళ్లా అన్నీ తిరగట్టినయ్యా నేను రాను నీకు వైద్యం కావాలంటె సువేరావాలి వంటకీ, మడీతడీ చూసేందుకో చెల్లెల్ని తెచ్చుకోవాలి, అని గౌరాంగా నవ్వాడు తల్లీ ఇహిహి అన్నాది

టాక్సీవచ్చింది.

నువ్వెక్కడికిరా అంటూ కారులో దూరింది. మనమడుని లాక్కున్నది లోపలికి.

## 2

యేళ్లు గడిచినై కుదురుకదుల్తున్నది, శిధిల సామ్రాజ్యంలో చివరి పాదుషాలాగా, అధికారం కోసం గౌరవంకోసం పెనగులాడుతునేవున్నాది సుభద్రమ్మ పెళ్లిళ్లకూ తల్లిని చూచి పోవాలనీ గౌరాంగ్ వస్తాడు చదువులకీ మర్యాదలకి సుభద్రమ్మ పేరవున్న పొలంగూడా చలాగయా తొంభైయ్యేపడిలోకి నడిచింది ఆధిక్యతా పెద్దరికం నిలబెట్టుకోవాలనే పట్టుదల శక్తివుడిగింది చూపు సన్నగిల్లింది, ఫలహారం మడిగా చేలుకుతినటానికి ఓపికలేదు. పెట్టిందితినాలి లేదా వస్తు ఇంటి యెవరోవస్తూవుంటారు పోతూవుంటారు.

గౌరాంగ్ దయగానేవున్నాడు తల్లి పెద్దదైపోయిందని మన్నిస్తాడు అందరూ అలాగే చూడాలని ఆశిస్తుంది.

యెవరురావచ్చిందీ? అని అడుగుతే.

నీకెందుకూ? నీమంచంమీద పడుకో వచ్చినవాళ్లునీతో మాటాడాలా? డబ్బులేదుగానీ అధికారంకావాలి, అని కసిరిపోతారు నాల్గోతరం పిల్లలు.

సముద్రంలో యీదేవాడికి గడ్డిపోచ అంది నాదాన్ని పట్టుకోవాలని చూస్తాడు అలాగా గౌరాంగ్ రాగానే అకొడుకు పట్టుకుంటుంది తల్లి.

నీభార్యవచ్చి నన్ను చూసిపోవాలి యెప్పుడూ తన గాడ వేనా? యేనాడో యిక్ష్వాకులనాడు రాగూడదన్నావని పగ బట్టినట్టు చూడనుగూడా చూడదా? నేవచ్చివుండి మెచ్చి రమ్మంటే హోదాఅధికారం యిచ్చినట్టేగా నాకోడలని అనిపించు కుంటెనే గౌరవం వస్తుంది దాన్ని వంచలేక పోతున్నావేం దానిపిల్లలు పరేసరి చదువులబ్బగానే సరా? "మామ్మా!" అని పిలవటమే అలవాటుగాలేదు ఇక్కడెవరూ బంధువులుగారా? నువ్వుదాన్ని రైలెక్కించి పంపాలి అని దండకం చదివింది.

గౌరాంగ్ కాజవల్ లీవు అయిపోయి వెళ్ళిపోతున్నాడు పోనీ కంపెనీ లేక దిగులు పడుతున్నాదని తీసికెళ్లామంటే లేవ లేదు వలుగురుమనుష లెత్తాలి తల్లిని తీసికెత్తే ముగ్గుర్ని యెంగేజ్ చేయాలి వంటకొకరు కబుర్లు చెప్పేందుకు మడి చూసేందుకు ఇంకొతల్లి వేపు వారొచ్చి చూసిపోతూ వుంటారు.

3

నువెళ్ళి చూసొస్తే బావుంటుంది. యెవరూ మాఅమ్మను లక్ష్యపెట్టటంలేదు. చెప్పకుండేవినే వారూలేరు అని జాలిగా అన్నాడు గౌరాంగ్.

మోడరన్ వుమన్ నవ్వింది, మీరు వాలాంటిరీ రిటైర్ మేంటు అడిగిపొందితే బావుంటుంది, మీతల్లిగారికి సేవ

చేయొచ్చు ఆమెపొదవినచ్చు నిష్ఠూరమాడినా దెప్పినా జోక్స్ అని భరించికంపెనీ యివ్వచ్చు చింతచచ్చినా పులుపు చావ లేదని సామెత ఆస్తి పోయింది, అధికారం పోయింది శక్తిఉడి గింది ఇంకానన్ను ఆడించాలనే కోరిక అట్లాగేవున్నది ఒంట్లో అధికారం విరజిమ్మేందుకు డబ్బూ ఉన్నప్పుడే అందరూ వెరుస్తారు.

అధికారాంతమందు చూడవలెరా ఆయమ్మ సౌభాగ్యముల్ అని మరోసామెత యెవరినన్నా నోరెత్తనిచ్చారా మీతల్లిగారు? అధికారం చేయిజారనిచ్చారా.

పిల్లలు జాబ్స్‌లో కెళ్ళగలిగారు, నేనుసోషల్‌వర్కర్‌గా కుదిరాను రెడ్‌క్రాస్ మెంబర్ని చేశాకు నన్ను హెల్పర్‌గా పని కల్పించారు పొద్దుపోతుంది ఇంటి ఖర్చులు తగ్గుతాయి ఇంత కంటె బ్లంట్‌గా అంటినా డోండ్‌నాగ్ అంటారు మీకు విశ్రాంతి చాలా అవసరం మీతల్లిగారికి కంపెనీ యివ్వండి ఆమెకివూరట కలుగుతుంది నేను కోవర్కల్స్‌తో వెళ్ళి మందులు గుడ్డలు సేకరించి అగ్నిబాధితుల కందించాలి కలెక్టర్‌గారి భార్యాఫోన్ చేశారు పోతున్నా అదుగో జీప్ హారస్ అంటూనే యెదుటినించి వెళ్ళి పోయింది మోడరస్ ఉమస్.

]|[•]|[